# మినీ కథ

కున్నాడు.

* * *

డిటెక్టివ్ తలుచుకుంటే, అడ్రస్ కను క్కోవటం ఒక లెక్కా?

సారికే తలుపు తీసింది.

"నేనో ముఖ్యమైన పనిమీద వచ్చాను. మీతో అయిదు నిమిషాలు మాట్లాడాలి లోపలికి రావచ్చా?"

"రండి" ఆహ్వానించింది సారిక.

"మీరు గుండె నిబ్బరంగా ఉండాలి. నే చెప్పే విషయం విని షాక్ తినద్దు."

సారిక ఆశ్చర్యపడి, 'ఏవిటో చెప్పండి' అంది.

"మీకు సంపత్ తెలుసనుకుంటాను. అయినా తెలియక పోవటమేమిటి మీలవర్ కదా?" అన్నాడు ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ.

"అఫ్ కోర్స్! అతనికి ఏమైందిప్పుడు?" అడిగింది.

"అతను...అతను...మిమ్మల్ని మోసం చేస్తున్నాడు. అతనికి మీ మీద ప్రేమ లేదిపుడు. అతని కన్ను మరో స్త్రీ మీద పడింది."

అంతే!

ఒక్క క్షణం ఏం జరిగిందో అర్థం కాలేదు ఏకదంతానికి స్థాణువులా నిలబడి పోయాడు.

అసలామె అంత ఫాస్ట్‌గా రియాక్ట్ అవు తుందన్నది కూడా అతని ఊహ కందని విషయం!

గట్టిగా ముద్దు పెట్టుకున్న సారిక, తర్వాత అతని కుడిచేయి అందుకుని ఊపేస్తూ, "మీరెవరో నాకు గొప్ప సంతోష వార్త చెప్పారు. నేనింకా వాణ్ని ఎలా వదిలించుకోవాలా, పెళ్ళంటూ, గోల చేస్తా డేమో అని భయపడుతున్నా" అంది.

అయోమయంగానే బయట పడ్డాడు ఏక దంతం. మరి అలవాటు ప్రకారం పాకెట్ డైరీ తీసాడు.

5] ప్రేమ మోసాలే కాదు, ప్రేమ నాట కాలుకూడా ఉంటాయి.

6] ప్రేమ, ప్రేమ కాదు.

7] ఆవిడ చేసిన ప్రక్రియ ఏదో బాగుంది.

8] అన్నట్టు నాకు పెళ్ళికాలేదుకదూ డైరీ జేబులో పెట్టుకుని, 'మ్యారేజ్ లింక్స్' ఆఫీస్‌వైపు నడిచాడు-నేనో పని అని తిట్టుకుంటూ!



# బేరం

"రాత్రి కెంత?" సిగ్గుపడ్డాడు.

అతనికిలాంటివి క్రొత్తనిపించింది. అతని ప్రవర్తనను బట్టి ఆమెకు.

ఆమె! ఓ ప్రాస్టిట్యూట్! చెప్పుకోతగ్గ అందం వుంది!

"మూడు వందలు!"

"ఏటీ? సిల్ల పెంకులా?" ఆశ్చర్యం!

"కాదు రూపాయలు."

"ఐత్తదొడ్డిత్తే యాడాది పొడుగుతా పని సేత్తాది మావూళ్ళో రంగసాని రంగమ్మ!" అమాయకం!

వేషం, భాష, అతనో పల్లెటూరి బాప తనీ గ్రహించింది!

"ఇక్కడా ఉన్నారు. పదీ, పరక్కీ పక్కలు పరిచేవాళ్ళు."

"ఎక్కడా?" ఆత్రం!

"దేనికి? వెళతారా?" విస్మయం!

"చెపుతుంటున్నావుగా!"

"వెళ్ళండి! వెళ్ళేటప్పుడు ఓ మంచి డాక్టరుని చూసుకుని మరీ వెళ్ళండి!"

"ఆఁ....!"

"ఊఁ....!"

రెండు నిముషాలు ఆగి "సరే! రొండొం దలు జేస్కో!"

"రెండొందలకి చీకి డ్రాసరీ ముక్కలు రెండు రావటంలేదీ రోజుల్లో!"

"....పోలీసుల బెడదుండదుగా!"భయం!

అలాంటిదేమీ లేదు!" భయం గమనిం చింది!

"అట్టయితే మరో యాభయి జేస్కో?"

(తెగేవరకూ లాగితే జారేలా ఉన్నాడు పిచ్చి వెధవ) "అబ్బ ఏమిటండీ మీ బేరం. మీరూను." చిరుకోపంగా అని, క్షణంలో ఫీలింగ్స్ మార్చి, పైటజార్చి దగ్గరగా జరిగి "ఇంకో యాభయ్యే కదండీ!" గోముగా!

అర్ధ చంద్రాకారంలో... ఉబ్బెత్తుగా... పల్చటి తెల్లటి జాకెట్ లోనుండి... రక్త ప్రసరణ వేగం హెచ్చింది! మరుక్షణం పాకెట్‌నుండి జాకెట్ లోకి, కాదు, కాదు బీరువాలోకి మూడు వచ్చనోట్లు ట్రాన్స్‌ఫ రయ్యాయి.

అమాంతం బెడ్ మీదకు లాగివేశాడు- ఆమెను.

పదకొండు గంటలు సూచిస్తోంది గడి యారం.

ఆవేశంగా ఆక్రమించుకోబోతున్నాడు.

సరిగ్గా అప్పుడే! టక్, టక్! వీధితలుపు శబ్దం అయ్యింది.

అదిరిపడి లేచి నిలబడ్డాడు! ఎవరూ? అనుమానం! భయం!

"ఇష్! చూసొస్తాను." పూర్చోండి!

చెదిరిన చీర, తల సవరించుకుని బయ టకు వచ్చి వీధి తలుపు కొంచెం తెరిచి తొంగి చూసింది.

మరో విటుడు!.... మెల్లగా మాట్లాడి తలుపేసింది.

ఆశ! మనిషికి శ్వాస! క్షణం ఆలోచిం చింది. ఫ్లాష్ వెలిగింది! మరుక్షణం ఎక్స్ ప్రెషన్స్ మార్చి కంగారుగా లోపలికి దూసుకు వచ్చింది.

"ఎవరూ?" ఆమె కంగారుని చూసే సరికి అతనికి ముఖంనిండా చిరుచెమటలు అలుముకున్నాయి.

"పోలీసులు!"

"అయ్యబాబోయ్! ఇప్పుడెట్టా?"భయం బెదురు, వణుకు.

"ఇష్! ఇలా రండి!" పెరటిలోనికి నడి చింది. జారిపోతున్న పంచె చెంగును దోపు కుంటూ కంగారుగా అనుసరించాడు.

అయిదడుగుల ఎత్తున్న పెరటిగోడ అది.

"అవతలివైపు వీధి ఉంది దూకండి!"

అమాంతం దూకబోయి ఆగి వెనక్కు తిరిగి "మరి నా డబ్బులు?" దడ దడ మంటూ బిగ్గరగా తట్టిన శబ్దం!

"అయ్యో వచ్చేస్తున్నారు!"

మరిక ఆలస్యం చేయలేదు!

చిరునవ్వులు చిందిస్తూ వచ్చి తలుపు తీసింది. ఆరాటంగా లోపలికి వచ్చాడు క్రొత్త విటుడు.

ఆమెకు చాలా ఆనందంగా ఉంది. అదనంగా మరో మూడు వందలు సంపా యించటం కోసం. అతని అమాయక త్వాన్ని ఆసరాగా చేసుకుని చిన్న ఓల్డు ట్రిక్ "ప్లే" చేసింది. బాంబులా పేలింది ట్రిక్!

మరో పది నిముషాలలో క్రొత్త విటు డిచ్చిన నోట్లను భద్రపరచటానికి, హుషా రుగా బీరువాదగ్గిర కెళ్ళిన ఆమె తెల్లబోయి నిలుచుండి పోయింది.

వెండి గిన్నెలో భద్రపరిచిన సుమారు మూడు వేలు పైచిలుకు రొఖ్ఖం! రెక్క లొచ్చి ఎగిరి పోయింది.

ఆమెతేక విన్న కొత్త విటుడు ఒక్క గెంతులో ఆమెదగ్గర కొచ్చి "ఏమైంది?" కంగారుగా అడిగాడు తెల్లబోతూ.

పల్లెటూరి వ్యక్తి కళ్ళముందు కద లాడుతుండగా జరిగింది చెప్పలేక మింగ లేక, "ఏమీ లేదు" అన్నది ఆమె.

—యల్.కె. రెడ్డి (వల్లభాపురం)